
పరిగి : తహసీల్దార్ కార్యాలయంలో


బొంరాస్‌పేట మండల కేంద్రంలో.


తాండూరు: రాష్ట్ర అవతరణ వేడుకల్లో బీఆర్‌ఎస్ నేతలు


తాండూరు: మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు
- అమరులకు నివాళులు..
- ఉద్యమకారులకు సన్మానం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్‌లో


పరిగిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూన్ 2 : పరిగి నియోజకవర్గంలోని పరిగి, పూడూరు, దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలు రెపరెపలాడాయి. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, తమ నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వద్ద చైర్మన్ పరశురాంరెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆనంద్‌రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద డీఆర్‌డీవో శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ వెంకటయ్య, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పరిగిలో డీఎస్పీ శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు సిద్ధాంతి పార్థసారథి, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎ.సురేందర్, కులకచర్లలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్యల, ఎంపీడీవో రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, పూడూరులో మాజీ ఎంపీపీ మల్లేశం, తహసీల్దార్ భరత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటయ్య, నరసింహ, రహీస్‌ఖాన్, సత్యనారాయణ, దోమలో తహసీల్దార్ గోవిందమ్మ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మల్లేశం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబురాలు తాండూరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. సోమవారం రాజకీయ పార్టీల నేతలు, అధికారులు, పలు సేవా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు జాతీయ పతాకాన్ని ఎగరవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగం, తెలంగాణ ప్రజల సంఘటిత పోరాటంతో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందన్నారు. బీఆర్‌ఎస్ నిర్వహించిన వేడుకల్లో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు విఠల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో తెలంగా రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఇబ్బందుల పాలవుతుందన్నారు.రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారులకు కాం గ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**వికారాబాద్:** దశాబ్దాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తీసుకుని, అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్‌ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కృషితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నం నిజమై నేటికి 11 సంవత్సరాలు ముగిసి 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ తరుణంలో పేదరికం లేని తెలంగాణ ఆవిష్కృతమై, ప్రజలందరూ ఆనందకర జీవితం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వికారాబాద్, దారురు, బంట్వారం, మర్పల్లి, మోమిన్ పేట్, నవాబు పేట్ మండలాల్లోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. వికారాబాద్ మున్సిపల్, ఆర్డీవో, జిల్లా ఎస్పీ కార్యాలయాల్లో, ఆయా శాఖల కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

**కొడంగల్:** కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు జెండా ఎగరవేయడం తో పాటు తెలంగాణ ఉద్యమకారులు సన్మానించారు. ఈ సందర్భంగా కొడంగల్ పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వెలుగొంది ప్రజలు అన్నింటా సంక్షేమ పథకాలు అందుకొని అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేశ్ బాబు, తెలంగాణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రంపల్లి శ్రీనివాస్ తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు నవాజుద్దీన్ రాఘవేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మధు పాల్గొన్నారు.అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని సమర్పించారు. ఇందులో భాగంగా స్థానిక కడా కార్యాలయంలో ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం మార్కెట్ యార్డ్, ఎంపీడీవో, ఎంఈఓ, వ్యవసాయ, మున్సిపల్, ఫారెస్ట్, వెటర్నరీ, పీఎస్ సీఎస్, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.


పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్


బంట్వారంలో..


వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో..


తాండూరు: ఉద్యమ కారులను సన్మానిస్తున్న శుభప్రద్ పటేల్


కొడంగల్: పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ కటకం శివకుమార్.


మర్పల్లి మండల కేంద్రంలో..


కులకచర్లలో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులు..


కొడంగల్: తహసీల్దార్ కార్యాలయంలో


కొడంగల్‌లో ఉద్యమకారులకు సన్మానం


దోమ మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


తాండూరు: జయశంకర్‌సారుకు నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

## రాష్ట్రం సాధించి అభివృద్ధి చేసిన కేసీఆర్


పరిగిలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, జూన్ 2: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు దక్కుతుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరాలు అన్ని వర్గాలను ఉద్యమంలో భాగస్వాములను చేసి శాంతియుత పంథాలో ప్రత్యేక రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారన్నారు. ఆవిర్భావం తర్వాత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు నిలిపారని, పలు సంక్షేమ పథకాలు దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం ఒక స్వర్ణయుగంగా మారిందని, రైతన్న సంతోషంగా పంటలు పండించి, వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడం ద్వారా అన్ని వర్గాలకు మేలు చేకూరిందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలన తెలం గాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిందని చెప్పారు. అనేక అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 16 నెలల పాలనలో రాష్ట్రం పదేళ్ల వెనకకు పోయిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్‌ఎస్ పాలన అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎ.సురేందర్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, మౌలానా, రవికుమార్, గౌస్‌పాషా, అన్వర్, మొగులయ్య, నయీమ్ పాల్గొన్నారు.


ధారూరులో..


నవాబుపేటలో..



మర్పల్లి, జూన్ 2: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని స్పీకర్ ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. మండలంలోని పట్లూర్ గ్రామంలో నిర్మించిన దుర్గమ్మ దేవి, దుర్గారెడ్డి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాధవరెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు మోహన్ రెడ్డి, అంజయ్య గౌడ్, నాయకులు అశోక్, నర్సిం హులు, గఫార్, ఖాజా, సోహెల్, మల్లేశ్ యాదవ్, రవి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

యాలాల జూన్ 2 : కేంద్ర ప్రభుత్వ నిధులు అమృత్ భారత్ కింద చేపడుతున్న రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే శాఖ సికింద్రాబాద్ డీఆర్‌ఎం భరతేష్ కుమార్ జైన్ అన్నారు. ఆదివారం తాండూరు రైల్వే స్టేషన్ ను ఆయన అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. తాండూరులో అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. స్టేషన్లో వేయిటింగ్ హాల్, ప్లాట్ ఫారం పునరుద్దీకరణ, ఎస్కలేటర్, లిఫ్ట్ తదితర పనులను దశలను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ కింద తాండూరు రైల్వే స్టేషన్ లో రూ. 24 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులు, తాండూరు రైల్వే స్టేషన్ అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తాండూరు రూరల్ జూన్ 2 : పేదలు ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం సంగం కలాన్లో గ్రామంలో 50 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు రూ. 5 లక్షల తో ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేదల కోసం ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేఘనాథ్‌గౌడ్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

**రాజకీయ కుట్రతో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి పై కేసు : బీఆర్‌ఎస్ నేతలు**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

దోమ, జూన్ 2: అక్రమ కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ దోమ మండల నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ కుట్రతో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి పై కేసు పెట్టే ముందు ఇదే 173 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టిన ఇద్దరు రెడ్డి లీడర్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని వారిని ముందుగా అరెస్టు చేసిన తర్వాత నాగిరెడ్డి జోలికి రావాలని ఉద్యమకారుడు రామన్న మాదిగ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోమ మండల కేంద్రంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో రామన్న మాదిగ మాట్లాడారు. నాగిరెడ్డి పై పెట్టిన అక్రమ కేసు విషయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వారి నాయకులకు పై చర్యలు తీసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచి ప్రజల దృష్టిని మళ్లించడానికి అక్రమ కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి వైస్ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎదుర్కొనే ధైర్యం లేక తమ నాయకుడు నాగిరెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పది ఎకరాల లీజు భూమి మైనింగ్ లో ఒక ఎకరం డి వోట్ కావడం సాధారణమైన విషయమని అదనంగా ఏరియాను వాడుకున్నప్పుడు గుర్తించి అధికారులు జరిమానాలు విధిస్తారు కానీ అక్కడ హత్యలు దోపిడీలు చేసినట్లు డ్రైవర్లను పనివారిని ముసుగులు వేసి రిమాండ్ చేయడం వెనుక పొలిటికల్ ప్రెజర్ ఉందని వారు ఖండించారు. ప్రెస్‌మీట్ పెట్టి సొంత పని మీద నిన్న మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి వెళ్లగా పారి పోయారని ప్రకటనలు చేయడం సమంజసం కాదని తెలుపుతూ ఇలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య ముదిరాజ్ వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యు డు ఖాజాపాషా పార్టీ మండల మాజీ అధ్యక్షుడు హనుమంతు ఎంపీటీసీ లు నవాజ్ రెడ్డి విజయఆంజనేయులు, నాయకులు వెంకట్ రాములు నరేందర్ రెడ్డి భగవంతు రెడ్డి, బుచ్చిరెడ్డి హన్మంతు,శ్రావన్ కుమార్ రెడ్డి మహేష్ పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి ఆత్మహత్య

కులకచర్ల, జూన్ 2 : అదృశ్యమైన వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందినట్లు కులకచర్ల ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఈనెల 31న పొలం పనులకు వెళతానని చెప్పి వెళ్లిన ఇప్పా యిపల్లి గ్రామానికి చెందిన ఎముకంటి ఆంజనేయులు(26) ఇంటికి రాకపోవడంతో బంధువుల దగ్గర, చుట్టుపక్కలా వెతికినా ఆచూకీ లభించ పోవడంతో ఆదివారం కులకచర్ల పోలీసులకు తండ్రి ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మిస్సింగ్ అయిన వ్యక్తి ఆంజనేయులు ఇప్పాయిపల్లి గ్రామ చెరువుకట్ట కింద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెంది నట్లు గ్రామస్తులు గుర్తించినట్లు తెలిపారు. మిస్సింగ్ కేసు నుంచి అన్‌నాచురల్‌డెత్ కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### బాధిత కుటుంబాలకు
## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దోమ, జూన్ 2 : మండల పరిధిలోని పాలేపల్లి గ్రామానికి చెందిన లైన్‌మెన్ బేగరి శ్రీనివాస్ 15 రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై ఆసుపత్రిలో వైద్యం పొంది ఇంటికి వచ్చాడు. ఆయనను సోమవారం మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ఇంటి దగ్గర కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం గుండాల గ్రామంలో ఇటీవల ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు గుంతలో పడి మృతి చెందిన విషయాన్నీ తెలుసుకున్న మాజీ ఎమ్మెల్లే మహేష్ రెడ్డి గొల్ల ఇస్తయ్య, కుక్కల వెంకటయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్లే పరామర్శించి వారికి మనోధర్యం చెప్పారు కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజి రెడ్డి, సీనియర్ నాయకులు జగత్ రెడ్డి నరేందర్ రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి

### అధికారిక కార్యక్రమాలకు
## అన్ని పార్టీలకు సమాచారం ఇవ్వాలి

కులకచర్ల, జూన్ 2: అధికారిక కార్యక్రమాలకు అన్ని పార్టీల నాయకులు సమాచారం ఇవ్వాలని చౌడాపూర్ మండల బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులను మాత్రమే ఆహ్వానిస్తున్నారని, ఇతర పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలోకి వచ్చిన విత్త నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే సమాచారం అందించారని అన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఎందుకు సమాచారం అందించలేదని మండల వ్యవసాయ అధికారిని నిలదీశారు. మండలానికి వచ్చిన విత్తనాలు ఎవ్వరికి ఇవ్వలేదని జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు సమాచారం అందించి అందిస్తామని తెలిపారు. కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చౌడాపూర్ మండలానికి చెందిన కేజీబీవీ పాఠశాలను కొనసాగిస్తున్నారని చౌడాపూర్ మండలంలోనే కొనసాగించేవిధంగా చూడాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి అన్నారు. చౌడాపూర్ మండలం నుంచి కులకచర్ల మండలానికి విద్యార్థులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, మండలం పూర్తి స్థాయిలో అయినందున చౌడాపూర్‌లోనే పాఠశాలను నిర్వహించాలని సూచించారు.

## పేదల ఇంటి కలను సాకారం చేస్తాం

దోమ, జూన్ 2: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేసి పేదల ఇంటి కలను సాకారం చేస్తామని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం దోమ మండల పరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామంలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నూతన ఇందిరమ్మ ఇల్లును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.అనంతరం అయన శివారెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన మే లైన విత్తనాలు రైతన్నకొనేస్తం అనే కార్యక్రమంలో పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.